## బంజారాభవన్ పనులు పూర్తిచేయాలి

నారాయణపేట టౌన్, డిసెంబర్ 15 : బంజారాభవన్ నిర్మాణ పనులు, రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో గిరిజన సంక్షేమాభివృద్ధి శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. మద్దూర్, కోస్గి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని, టెండర్ అగ్రిమెంట్ పనులు ఏవైనా ఉంటే త్వరి తగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీపీవో మురళి తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కొనుగోళ్లు

నారాయణపేట, డిసెంబర్ 15 : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం ధాన్యం కొనుగోళ్లు జోరుగా కొన సాగాయి. 321 క్వింటాళ్ల తెల్లకందులు విక్రయానికి రాగా క్వింటా గరిష్ఠంగా రూ.11,240, కనిష్ఠంగా రూ.9,705 ధర పలికాయి. 1,008 క్వింటాళ్ల ఎర్రకందులు విక్రయానికి రాగా క్వింటాకు గరి ష్ఠంగా రూ.11,219, కనిష్ఠంగా రూ.8,911 ధర పలికింది. 53 క్వింటాళ్ల హంసరకం ధాన్యం క్వింటా గరిష్ఠంగా రూ.3,201, కని ష్ఠంగా రూ.1,809 ధర పలికింది. 1,137 క్వింటాళ్ల సోనాధాన్యం విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.3,451, కనిష్ఠంగా 1,886 ధర పలికినట్లు యార్డు పర్యవేక్షకుడు లక్ష్మణ్ తెలిపారు.

## యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

వనపర్తి, డిసెంబర్ 15 : జిల్లాలోని నిరుద్యోగ యువతకోసం ఉన్నతి ప్రాజెక్టు కింద ఉచిత కంప్యూటర్ శిక్షణను డీఆర్‌డీఏశాఖ, ఈజీఎంఎం సంయుక్త ఆధ్వర్యంలో అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని డీఆర్‌డీఏ అధికారి నర్సింహ శుక్రవారం ప్రకటనలో కోరారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి, ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. పూర్తి వివరాలకు మొబైల్ నెంబర్లు 9494885056 సంప్రదించవచ్చున్నారు.

## పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలి

వీపనగండ్ల, డిసెంబర్ 15 : అంగన్‌వాడీ కేంద్రాల్లో మెనూ ప్రకారం క్రమం తప్పకుండా పౌష్టికాహారం సక్రమంగా అందజే యాలని ఎంపీడీవో కతలప్ప అన్నారు. శుక్రవారం మండలంలోని బొల్లారం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి తనిఖీ నిర్వహించారు. పిల్లల హాజరుశాతం, రికార్డులను, వాతావరణ స్థితి గతులను పరిశీలించారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన

వనపర్తి టౌన్, డిసెంబర్ 15 : జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ జూని యర్ కళాశాల విద్యార్థులకు ఐటీకోర్, షీటీం సంయుక్త ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం అధికారులు అంజద్, అభిషేక్‌రెడ్డి మాట్లా డుతూ ఈవ్‌టీజింగ్, ఉమెన్ హెల్ప్‌డెస్కుల, బాల్య వివాహాలు తది తర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ శ్రీధర్, నర్సింహశర్మ తదితరులు ఉన్నారు.

## మద్యంసేవించి వాహనాలు నడపరాదు

నారాయణపేట, డిసెంబర్ 15 : మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు పంపిస్తామని ట్రాఫిక్ కానిస్టేబుల్ తిరుపతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, డ్రంక్ అండ్‌డ్రైవ్, పెండింగ్ చలాన్లు, ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసులు మధు, దేవేందర్, వాహనదారులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై దాడులు.. నగదు సీజ్

మక్తల్ టౌన్ డిసెంబర్ 15 : పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించిన ఘటన శుక్రవారం రాత్రి కృష్ణ మండలంలో చోటుచేసుకున్నది. ఎస్సై విజయ్ భాస్కర్ అందించిన సమాచారం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. కృష్ణ మండలం తంగిడి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతుండగా పోలీసులు శుక్రవారం రాత్రి పేకాట స్థావరం పై దాడులు నిర్వహించడంతో ఏడుగురు వ్యక్తులు వారి వద్ద రూ.16,380, నాలుగు సెల్‌ఫోన్లు, ఐదు బైక్లను స్వాధీనం చేసు కున్నారు. అనంతరం పేకాట ఆడుతున్న ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విజయ్‌భాస్కర్ పేర్కొన్నారు

## పడమటి ఆంజనేయుడి హుండీ లెక్కింపు

మక్తల్ టౌన్ డిసెంబర్ 15; మక్తల్ పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ఈవో శ్రీనివాస్ వంశపారంపర్య ధర్మకర్త భీమాచారి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఆంజనేయస్వామి హుండీని లెక్కిం చారు. ఈ సందర్భంగా అధికారి శ్యాంసుందరాచారి మాట్లాడుతూ హుండీలో రూ.3లక్షల68 వేల778 వచ్చాయన్నారు.

## విద్యాసామర్థ్యాలను పెంచాలి

పాంగల్, డిసెంబర్ 15 : వెనుకబడిన విద్యార్థుల్లో విద్యాసా మర్థ్యాలను పెంచాలని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టాపూర్, కిష్టా పూర్‌తండా ప్రాథమిక పాఠశాలను ఎంఈవో ప్రార్థన సమ యంలో సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరుశాతాన్ని పరి శీలించారు.

# లోక్‌అదాలత్‌తోనే సమస్యలు సత్వర పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి సునీత

వనపర్తి టౌన్, డిసెంబర్ 15 : రాజీమార్గంతోనే త్వరి తగతిన కేసులను పరిష్కారం చేసుకోవాలని జిల్లా న్యాయ మూర్తి సునీత సూచించారు. శుక్రవారం కోర్టు ఆవరణలో ఆమె న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ నెల 30న నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సూచించారు. పెండిం గ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరి ష్కరించాలని, 2020 నాటికి భార్య భర్తల కేసులను రాజీమార్గంతో ప్రీ లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించార న్నారు. అందుకు కృషి చేసిన న్యాయ వాదులు, కోర్టు సిబ్బందిని ఆమె అభి నందించారు. మూడేండ్ల నాటి కేసు లను లోక్ అదాలత్ ద్వారా పరిష్కార మార్గం చూపించామన్నారు. కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశానికి జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి రజిని, న్యాయమూర్తులు రవికుమార్, పీపీలు పాల్గొన్నారు.

# అయ్యప్పదీక్షతో జీవితం పరిపూర్ణం

వనపర్తి టౌన్, డిసెంబర్ 15 : అయ్యప్పదీక్ష 18 సార్లు పూర్తిచేసిన వారి జీవితం పరిపూర్ణమ వుతుందని గురుస్వామి ముత్తు, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఆర్టీసీ కాలనీలో అయ్యప్ప పడిపూజలో ప్రజాప్రతిని ధులు జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డితో పాటు బీఆ ర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మికత పెరగడం వల్ల ప్రజల నడవడికలో మంచి మార్పులు వస్తాయన్నారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు అశోక్, బీచు పల్లి, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, నాగేశ్, మహేశ్ ఉన్నారు.



నారాయణపేటలో మహాపడిపూజలో పాల్గొన్న మాలధారులు

### భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మహాపడిపూజ

నారాయణపేట టౌన్, డిసెంబర్ 15 : జిల్లా కేంద్రంలో అయ్యప్ప మహాపడిపూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయం, వైష్ణోదేవి ఆల యాల 9వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం మహ పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం పట్టణంలోని బారంబావి శివాలయం నుంచి అయ్యప్పస్వామి ఆలయం వరకు కలశం ఊరేగింపు చేప ట్టారు. అనంతరం ఆలయంలో మాలధారుల శరణుఘో షలు, భక్తిపాటల మధ్య గురుస్వామి చల్లా నరేంద్రశర్మ బాబు ఆధ్వర్యంలో 18 మెట్ల మహాపడిపూజ నిర్వహిం చారు. ఈ సందర్భంగా కళశ పూజ, స్వామి వారికి పంచా మృతాభిషేకం, నైవేద్యం సమర్పించారు. ఎక్స్‌పూర్ వెంక టేశ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు ఉమాపతి, అశోక్, భీమయ్య, అప్పి, భక్తులు అధికసం ఖ్యలో హాజరయ్యారు.

# తొలిమెట్టు విజయవంతమయ్యేందుకు చర్యలు





వీసీలో పాల్గొన్న కలెక్టర్ శ్రీహర్ష తదితరులు

నారాయణపేట టౌన్, డిసెంబర్ 15 : జిల్లాలో తొలి మెట్టు కార్యక్రమం విజయవంతమయ్యేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ శ్రీహర్ష చెప్పారు. శుక్ర వారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ స్కూల్ ఎడ్యుకే షన్ సంచాలకుడు దేవసేన, ఇతర అధికారులతో కలిసి విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ నిర్వహించిన వీసీలో కలెక్టర్ శ్రీహర్ష పాల్గొని మాట్లాడారు. గత సంవ త్సరం మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. హెచ్‌ఎంల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసు కుంటున్నట్లు చెప్పారు. వీసీలో అదనపు కలెక్టర్ మయాం క్ మిట్టల్, డీఈవో అబ్దుల్‌ఘని పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడలకు జిల్లాజట్టు ఎంపిక

వనపర్తి టౌన్, డిసెంబర్ 15 : కామారెడ్డి జిల్లాలో ఈ నెల 23న రాష్ట్రస్థాయి క్రాస్‌కంట్రీ చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు వనపర్తి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వాకిటి శ్రీధర్, నర్సింహులు తెలిపారు. శుక్రవారం ఎకోపార్కు ప్రాంతంలో జిల్లాజట్టు పోటీలను నిర్వహించారు. జెండా ఊపి ఈ పోటీలను ప్రారంభించారు. అండర్-16, బాలి కల విభాగంలో అక్షయ, బాలుర విభాగంలో శివశం కర్, సమీర్, అండర్-18 బాలుర విభాగంలో పవన్, అండర్-20 బాలుర విభాగంలో రాజేశ్‌తో పాటు సంతో ష్‌ను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సుధీర్‌కుమార్‌రెడ్డి, రాంచం దర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, కౌన్సిలర్లు మహేశ్, బీచుపల్లి, పీఈటీలు ఆంజనేయులు ఉన్నారు.



వనపర్తిలో క్రాస్ కంట్రీ క్రీడలను ప్రారంభిస్తున్న అధికారులు

### రాష్ట్రస్థాయి హాకీకి గురుకుల విద్యార్థులు..

వనపర్తి జిల్లాకు చెందిన మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక య్యారని రీజినల్ కో-ఆర్డినేటర్ అవిలారాణి, ప్రిన్సిపాల్ సౌమ్య తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో 8వ తరగతి చదువుతున్న ఆశా, షేక్‌సానియా, లక్కిశ్రీ, ప్రసన్న, దీనా వారు అభినందించారు.

### 17 నుంచి రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు

వనపర్తి టౌన్, డిసెంబర్ 15 : ఈ నెల 17 నుంచి 19 వరకు రాష్ట్రస్థాయి హాకీ, ఫుట్‌బాల్ పోటీలు నిర్వహిస్తు న్నట్లు ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి సురేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫుట్‌బా ల్‌లో అండర్-14 బాలికల విభాగంలో పాలిటెక్నిక్ మైదానం, అండర్-17 బాలురకు బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో పోటీలుంటాయన్నారు.

## పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

మరికల్, డిసెంబర్ 15 : మాదిగల ఎస్సీ వర్గీకరణను ఈ పార్ల మెంట్ శీతకాల సమావేశాల్లోనే చేపట్టాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు రామస్వామి, జిల్లా అధ్యక్షుడు బాలరాజులు అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వందరోజుల్లో ఎస్సీ లను ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరిస్తామని చెప్పిన నాయకులు మళ్లీ మాదిగలను మోసం చేయాడానికి కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. ఈ నెల 18,19న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టి నట్లు వారు తెలిపారు. సమావేశంలోఎంపీటీసీ గోపాల్, బాలకృష్ణ, కమల్ తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యం

నారాయణపేట టౌన్, డిసెంబర్ 15 : సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని మహబూబ్‌నగర్‌కు పట్టణానికి చెందిన సాన్వి దవాఖాన వైద్యుడు వాసుచైతన్య అన్నారు. శుక్రవారం పట్ట ణంలోని సత్యనారాయణస్వామి ఆలయ ఆవరణలో వైద్యవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ వ్యాధుల నివారణచర్యలపై వివరించారు. కార్యక్రమంలో నర్సింగరావు, చింతలయ్య, నారాయణ, గోపాల్, సత్యకుమార్, సబిత, నాగమణి పాల్గొన్నారు.

## జిల్లా పరీక్షల విభాగాధిపతిగా గణేశ్‌కుమార్

వనపర్తి టౌన్, డిసెంబర్ 15 : జిల్లా పరీక్షల విభాగాధిపతిగా గణేశ్‌కుమార్‌ను శుక్రవారం డీఈవో నరహరిని నియమించారు. గతంలో జిల్లా పరీక్షల మధుకర్ రంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో బాధ్యతలను గణేశ్‌కుమార్ తీసుకున్నారు.

## విద్యార్థులు సమయాన్ని వృథా చేయరాదు

మరికల్, డిసెంబర్ 15 : విద్యార్థుల చదువుపై శ్రద్ధను కనబర్చి సమయాన్ని వృథా చేయరాదని పేట షీ టీమ్ ఎఎస్సై శ్రీదేవి విద్యా ర్థులకు సూచించారు శుక్రవారం మండల కేంద్రంలోని మణికంఠ జూనియర్ కళాశాల విద్యార్థులకు పలు సూచనలు చేశారు. గ్రామాల్లో బాల్య వివాహాలను అడ్డుకోవాలని, గుర్తుతెలియని వ్యక్తులు కనబడితే 100కు డయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో లయక్ , ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి



వెల్టూర్‌లో రసాయన ద్రావణాన్ని స్ప్రే చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

పెద్దమందడి, డిసెంబర్ 15 : గ్రామాల్లో ఇంటి ఆవరణలో, నీటి సంపులలో, ప్లాస్టిక్ టబ్బులలో నీరు నిల్వ ఉంచకుండా చూసుకో వాలని అసిస్టెంట్ జిల్లా మలేరియా అధికారి శ్రీనివాస్, సూపర్‌వై జర్ రామస్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్టూర్ గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఎల్‌వో టీమ్ సభ్యులు, పీహె చ్‌సీ సిబ్బందితో కలిసి నిర్వహించారు. ముందుగా ఫీవర్ సర్వే నిర్వ హించి ప్రతి ఇంటిలో దోమల నివారణ ద్రావణాన్ని స్ప్రే చేయిం చారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గంధం రాజు, శ్రీనివాస్, లక్ష్మణ్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

పెద్దమందడి, డిసెంబర్ 15 : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తారని ఎంపీడీవో అఫ్జల్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతా రని చెప్పారు. కావున మండల ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని సూచించారు. ఈ సమావేశం మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు.

## చురుకుగా ఓటర్ల జాబితా సవరణ

పెబ్బేరు, డిసెంబరు 14 : రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటరు జాబితా సవరణ చేపట్టినట్లు తాసీల్దార్ లక్ష్మీ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితాలో చనిపోయిన వారిని, రెండు చోట్ల నమోదైన వారిని తొలగించాల్సిం దిగా మండలంలోని అందరు బూత్‌లెవల్ అధికారులను ఆదేశిం చినట్లు తెలిపారు. ఈ మేరకు జాబితా సవరణ కార్యక్రమం చురు కుగా సాగుతున్నట్లు ఆమె తెలిపారు.

## ఓటరుగా నమోదు చేసుకోవాలి

అమరచింత, డిసెంబర్ 15 : రాష్ట్రఎన్నికల సంఘం ఆదేశం మేరకు 18ఏండ్లు నిండిన యువతీ, యువకులు కొత్తగా ఓటుహ క్కును పొందేందుకు ఓటరుగా నమోదు చేసుకోవాలని తాసీల్దార్ షేక్‌చంద్‌పాషా సూచించారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల బీఎల్వోలతో కొత్త ఓటర్ల నమోదు, తప్పొప్పుల సవరణ తదితర వాటిపై సమీక్ష నిర్వహించారు.